ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 5 | మే | 2025 | పేజీలు: 4



## గొంతు ఎండుతుంది పట్టించుకోరా?

ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

2

# అకాల వర్షాలతో రైతులకు గట్టి దెబ్బ వరిపంట నష్టం



**గిట్టుబాటు ధర లేక వేదన**
**ఐకేపీ కేంద్రాల్లో కొనుగోలు జాప్యం**
**దళారీల దోపిడీపై ఆగ్రహం**

రాజంపేట, మే 4 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలో ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట అకాల వర్షాల బారిన పడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాలివాన, తుపానుల వల్ల చేతికి అందుతున్న వరి తడిసిపోగా, కొన్నిచోట్ల మొలకెత్తడంతో రైతుల కలలు కన్నీళ్లుగా మారాయి. ధాన్యం మిగిలిన భాగాన్ని గిట్టుబాటు ధరకు విక్రయించేందుకు ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు తరలించే సమయంలో అమలిలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ఫలితంగా రైతులు బహిరంగ మార్కెట్లపై ఆధారపడాల్సి వస్తోంది. అక్కడ క్వింటాలకు కేవలం రూ.1750-1850 మధ్య ధర లభిస్తోంది. ఈ పరిస్థితిని దళారీలు ఆసరాగా చేసుకుని రైతుల నుండి అధిక లాభాలకోసం తక్కువ ధరకు ధాన్యాన్ని కొంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**రుణభారంలో రైతులు:**
పంట సాగు కోసం అప్పులు చేసిన రైతులు ఇప్పుడు పెట్టుబడులు కోల్పోయి రుణబాధితులవుతున్నారు. "రేయింబవళ్లు కష్టపడి పంట పండించాం. కానీ ప్రకృతి ఒక్క వైపు, దళారీలు మరోవైపు మమ్మల్ని దోచుకుంటున్నారు. అధికారులైతే కనీసం చూడటానికి కూడా రావడం లేదు" అంటూ ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.



**ప్రభుత్వ స్పందన లేదంటే ఎలా?**
రైతులు వరి పంట నష్టాన్ని పరిశీలించి నష్టపరిహారం అందించాలని వ్యవసాయ అధికారులను కోరుతున్నప్పటికీ, ఇప్పటి వరకు అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదు. కొనుగోలు కేంద్రాల్లో సక్రమంగా ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, నష్టపరిహారం వెంటనే అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**రైతు సంఘాల డిమాండ్:**
రైతుల నష్టాన్ని ప్రభుత్వము గుర్తించి, తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, ఐకేపీ కేంద్రాల్లో గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ప్రకృతి ప్రకోపం, దళారీల దోపిడీ, అధికారుల నిర్లక్ష్యంతో జీవనోపాధి కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.





## మూడవ టౌన్ పరిధిలో
# తనిఖీలు చేసిన ఎస్సై

**నంబర్ ప్లేట్ లేని వాహనాలు స్టేషన్‌కు తరలింపు**
**పోకిరిల నుంచి కాపాడాలని ఎస్సైకు కాలనీవాసుల ఫిర్యాదు**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ నగరంలోని మూడో టౌన్ పరిధిలో పలు ప్రాంతాలను ఎస్ఐ హరిబాబు తనిఖీ చేశారు. ఆదివారం సాయంత్రం టౌన్ పరిధిలో గల సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు.కొందరు యువకులు నంబర్ ప్లేట్ లేని వాహనాలతో తిరగడంతో వారి వివరాలు తెలుసుకొని వాహనాలను స్టేషన్ కు తరలించారు. హమాల్ వాడి డి వద్ద గల కల్లుబట్టి ప్రాంతంలో ..మిగతా 2లో

## తరుగు పేరుతో రైతులను
# మోసం చేస్తున్న రైస్ మిల్లర్లు

**నష్టపోతున్న రైతులు.. చోద్యం చూస్తున్న అధికారులు!**

నాగిరెడ్డిపేట్, మే5( ప్రజాజ్యోతి): ఆరు గాలం రైతులు కష్టపడి పండించిన ధాన్యంను దళారులచే మోసపోకుండా రైతులకు న్యాయం చేయాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఈ కొనుగోలు కేంద్రాలను సొసైటీలు,గ్రామ సమఖ్యాల ద్వారా ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి ధాన్యమును సేకరించి నేరుగా కొనేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర లభిస్తుందని రైతులు ధాన్యమును కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యంలో ఎలాంటి తాళ్లు,పొల్లు లేకుండా ధాన్యం చెన్ని పట్టి ఉంటే సంచికి 40.700 గ్రాముల తూకం వేయాలని ఉన్న,రైతులు తమ ధాన్యంలో తాళ్లు పొల్లు ఉండడం చెన్ని పట్టకుండా ఉండేందుకు రైతులు తరుగు పేరుతో 42.200 గ్రాములను తూకం వేసి రైస్ మిల్లలకు పంపిస్తున్నామని అన్నారు.

**రైస్ మిల్లర్ల దోపిడి**

కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యమును లారీలో



ఎక్కించి రైస్ మిల్లర్ల వద్దకు పంపుతున్నారని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం లారీ వరుసలో 24 గంటల పాటు నిలబడి ఉంటున్నాయని, రైస్ మిల్లర్లు కొత్తగా ఔటన్ అనే పదంను ఉపయోగించి దోపిడికి పాల్పడుతున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఔటన్ అంటే క్వింటాల్ ధాన్యంకు 67 కిలోల బియ్యం రావాలని లేకుంటే అదనంగా తరుగు తీసుకుంటున్నట్లు సమాచారం.కానీ క్వింటాలకు 63 కిలోల బియ్యం వస్తే ఆర కిలో,60 కిలోలు వస్తే కిలోన్నర,59 కిలోలు వస్తే 4 నుంచి 5కిలోలు సంచికి తరుగు పేరుతో ..మిగతా 3లో



## జల్సాలకు అలవాటుపడి చోరీలు

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: జల్సాలకు అలవాటు పడి బైక్ చోరీలు చేస్తున్న ఒకరిని నగరంలోని వర్ని చౌరస్తా వద్ద అరెస్ట్ చేసినట్లు ఐదో టౌన్ ఎస్ఐ తెలిపారు. గత నెల 29న నిజామాబాద్ కు చెందిన దర్శనం ప్రసాద్ తన ద్వి చక్ర వాహనం దొంగతనానికి గురైందని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తులో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో నగరంలోని వర్ని చౌరస్తా ప్రాంతంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో బోధన్ పట్టణానికి చెందిన కన్యబోయి గంగాధర్ అనుమానాస్పదంగా కనిపించాడు. పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా తాను ద్వి చక్రవాహనాలు దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. అతని వద్ద నుంచి రెండు ద్వి చక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఎస్ఎస్‌సి స్టేట్ టాపర్‌ను సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ స్టేట్ బెస్ట్ మార్కులు 596/600 సాధించిన కాకతీయ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థిని ఎస్.క్రితిని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా విద్యార్థిని రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, జిల్లాకు,క్రితి ప్రతిష్టలు తీసుకొచ్చిందని కొనియాడారు. భవిష్యత్‌లో ఇంకా ఉన్నత లక్ష్యాలు సాధించి ఇందూర్ జిల్లాకు గర్వకారణంగా నిలవాలని ఆశీర్వదించారు. పరీక్షల్లో తక్కువ మార్కులు సాధించి, ఫైల్ అయినా విద్యార్థుల్లో మనో స్థైర్యము నింపాలని వారిని మానసిక ఆందోళనకు గురికాకుండా విజయం దిశగా అడుగులు వేసేలా ఉపాధ్యాయులు, తల్లి, తండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు.ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులతో పాటు తల్లితండ్రులపైన కూడా ఉందని గుర్తుచేశారు.ధన్ పాల్ లక్ష్మీభాయ్ %ఽ% విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తున్న వారిలో ఈ సంవత్సరం పదోతరగతి మొదటి శ్రేణిలో పాసైన విద్యార్థులు ఉండటం సంతోషంగా ఉందన్నారు. పేద విద్యార్థుల చదువులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ డైరెక్టర్ సిహెచ్ రామోజీరావు, కాకతీయ విద్యాసంస్థల ప్రిన్సిపల్ రణదీప్,డాక్టర్ రాఘవేంద్ర చిద్రవార్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షబ్బీర్ అలీకి పాలాభిషేకం





కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 4:కామారెడ్డి పట్టణం లో షబ్బీర్ అలీ గారి ఆదేశాల మేరకు కామారెడ్డి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కామారెడ్డి మండల్ ప్రెసిడెంట్ల ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి షబ్బీర్ అలీ పాలాభిషేకం చేయడం జరిగింది, ఎందుకనగా 1931 లో అప్పటి బ్రిటిష్ వారి ఆధ్వర్యంలో కులగనన జరిగింది అంటే ఇప్పుడు కనీసం 100 సంవత్సరాలు అవుతుంది కులగనన జరగలేదు. మన రాహుల్ గాంధీ భారత్ జోడో కార్యాక్రమం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర లో ఒక నిరుపేదలకు, కొన్ని కులాలకు ప్రభుత్వ పథకాలు, నిధులు,అందుతలేదు అని గ్రహించి కులగనన చెప్పాడుతామని సెంట్రల్ లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దేశ వ్యాప్తంగా, అలాగే ఏ రాష్ట్రం లో కాంగ్రెస్ వస్తే ఆ రాష్ట్రం లో కులగనన చెప్పాడుతామని చెప్పిన విదంగా తెలంగాణ రాష్ట్రం లో కులగనన ఒక పద్ధతి ప్రకారం చేపట్టి ఏ కులానికి ఎంత శాతం ఉన్నారో వాళ్లకు ఆ రిజర్వేషన్, నిధులు, సమాకూర్చే విదంగా తెలంగాణ రాష్ట్ర బీసీ, ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రభుత్వ దారులు సలహాల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికి గర్వకారణంగా రోల్ మెడల్ గా ఒక పద్ధతి ప్రకారం 150 కుటుంబాలకు ఒక వ్యక్తిని కేటాయిస్తూ, కుటుంబ పెద్ద మనిషి నిర్ణయం మేరకు వారి వివరాలు సేకరించడం జరిగింది, కేవలం రెండు లలో నివేదిక ప్రజల ముందుకు తీసుకొచ్చిన ఘనత, అలాగే అసెంబ్లీ లో అమోదించి కేంద్రానికి పంపించడం జరిగింది, దీన్ని గ్రహించిన మోదీ, తెలంగాణ లో రాహుల్ గాంధీ మరియు రేవంత్ రెడ్డి చేసినటు వంటి కులగనన అదే విదంగా మోదీ కూడా దేశం అంతటా ఇదే కులగనన జరిపించాలని కామారెడ్డి అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ గుడుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, కామారెడ్డి నియోజకవర్గం లో ఉన్న మండల్ ప్రెసిడెంట్ లు అందరు, మరియు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం లో కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ జెనరల్ సెక్రెటరీ అజుమత్ అలీ అలాగే దోమకొండ మండల్ యూత్ ప్రెసిడెంట్ ఆశబోయిన శ్రీనివాస్ అలాగే మాచారెడ్డి యూత్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి రాజంపేట మండల్ యూత్ ప్రెసిడెంట్ కృష్ణరావు గారు, పాల్వంచ మండల్ సమర సింహారెడ్డి గారు, ఎన్ సి డబ్ల్యూజిల్లా అధ్యక్షులు రంజాన్ మహమ్మద్, జక్కుల నవీన్, హన్మాండ్ల రవి, కాసార్ల బ్రహ్మచారీ గారు, ప్రశాంత్, ఇర్ఫాన్, రంజిత్, రాజు, షేక్ అజీద్, మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.




## నీట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, గిరిరాజు ప్రభుత్వ కాలేజీ పీజీ బ్లాక్ లను పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఆదివారం బందొబస్తు ఏర్పాట్లు, పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష సరళి పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ జిల్లాలో నీట్ పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకి ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమల్లో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకుండా చూడాలని, పోలీసు అధికారులకి సిబ్బందికి సూచించారు. అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షల పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీజీ బ్లాక్ ఇంచార్జ్ డిప్యూటీ సి ఎస్ కె. రంజిత, 3 పోలీస్ స్టేషన్ ఎ స్సై హరిబాబు తదితరులున్నారు.



## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

### ఇద్దరికీ తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డి మే -4( ప్రజా జ్యోతి)ఎదురు ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఇద్దరికీ తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండా వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపేట్ గ్రామానికి చెందిన బైలోళ్ల పోచయ్య ఎల్లారెడ్డి నుంచి లింగంపేట్ వైపు వెళ్తుండగా, లింగంపేట్ నుంచి ఎల్లారెడ్డి వైపు మరొక ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో పోచయ్యకు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా లింగంపేట్ నుంచి వస్తున్న మరొక ద్విచక్ర వాహనంపై ఉన్న మహిళకు తల పైన గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా హుటా హుటిన చేరుకున్న పోలీసులు గాయపడ్డ ఇద్దరినీ ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గొంతు ఎండుతుంది.. పట్టించుకోరా?

### ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిచ్కుంద) మే 4. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక 12వ వార్డులో మంచి నీటి కొరత ఏర్పడింది. గుక్కెడు నీళ్లు దొరక్క మహిళలు రోడ్డెక్కారు. ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. బిచ్కుందలోని 12వ వార్డులో బోర్ మోటార్ల ద్వారా నీళ్లందించేవారు. అయితే పంచాయతీ సిబ్బంది ఈ మధ్యకాలంలో పట్టించుకోలేదు. దీంతో గ్రామంలో నీటికి కటకట ఏర్పడింది. తాగునీరు దొరక్క స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఊరికి దూరంగా ఉన్న ప్రాంతాల నుంచి బిందెలతో నీళ్లు తెచ్చుకుని గొంతు తడుపుకుంటున్నారు. ఇప్పటికైనా బోర్ మోటార్ల ద్వారా నీటిని అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే నిరసనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# మూడవ టౌన్ పరిధిలో తనిఖీలు చేసిన ఎస్సై

మొదటి పేజీ తరువాయి...

కొందరు పోకిరిలు న్యూసెన్స్ చేస్తున్నారని స్థానికులు ఎస్సై దృష్టికి తీసుకువచ్చారు. అదే ప్రాంతంలో రైల్వే స్టేషన్ రెండవ గేట్ ప్రాంతంలో అర్ధరాత్రులు కొందరు యువకులు మద్యం సేవిస్తున్నారని, స్టేషన్ నుంచి బయటకు వచ్చే ప్రయాణికుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదు చేశారు. స్థానికులు పోకిరిలను వారించిన తిరగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సీసాలను రోడ్డుపై పగలగొడుతున్నారని అన్నారు. పక్కనే కల్లుబట్టి ఉండడంతో కొందరు రైల్వే స్టేషన్ ఖాళీ స్థలంలో సేవిస్తున్నారని అన్నారు. రాత్రి 7 గంటల తర్వాత స్థానిక మహిళలు అటువైపు వెళ్లాలంటే భయపడుతున్నారన్నారు. పెట్రోలింగ్ ను నిర్వహించి పోకిరిలోపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎస్సైను కోరారు. అయితే గతంలో ఎస్సైలు తనిఖీలు నిర్వహించకపోవడం వల్లే పోకిరి లు రెచ్చిపోయారని ప్రస్తుతం ఎస్ఐ హరిబాబు పోకిరిల అడ్డాలను గుర్తించి తనిఖీలు చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకనుంచి ప్రతిరోజు 3వ టౌన్ పరిధిలో పోకిరిలో అడ్డాల వద్ద పెట్రోలింగ్ చేస్తామని ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలను ఉపేక్షించేది లేదని ఎంతటి వారినైనా చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో అపరిచిత వ్యక్తులు తిరిగితే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## 20న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి సిఐటియు జిల్లా అధ్యక్షులు కె చంద్రశేఖర్





**కామారెడ్డి ప్రజా జ్యోతి మే 4:** కామారెడ్డి జిల్లా దేశవ్యాపితంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే చంద్రశేఖర్ కార్మికులకు పిలుపునిచ్చారుఆదివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయం దగ్గర జరిగిన కామారెడ్డి పట్టణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్చారని 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులకు హక్కులు లేకుండా చేశారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న హక్కులన్నింటినీ హరించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని కనీసం సంఘం పెట్టుకునే హక్కు కూడా లేకుండా చేస్తున్నదని ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు మారుస్తూ చట్టం చేశారని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తుంటే బిజెపి ప్రభుత్వం రోజుకు 178 రూపాయలు గా నిర్ణయించిందని అన్నారు. ఎంపీ లు ఎమ్మెల్యేలకు లక్షల రూపాయల వేతనాలు ఇస్తూ కార్మికులకు మాత్రం ఉన్న వేతనాలను తగ్గిస్తున్నారని విమర్శించారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంచుతూ మరోవైపు కార్మికుల నిజ వేతనాలను తగ్గిస్తుంటే కార్మికులు బతికేది ఎట్లా అని కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాల ఫెడరేషన్లు మే 20వ తేదీన జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. ఈ సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచాలని కార్మికులకు పిలుపునిచ్చారు కామారెడ్డి జిల్లా లోని అన్నిరంగాల కార్మిక వర్గం 20వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్లు మినీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు సమ్మె కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది



# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లప్ప పటేల్

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 04** పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిది అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లప్ప పటేల్ అన్నారు. పెద్ద కొడపగల్ మండలంలోనీ కాటేపల్లి తండాకు చెందిన జైపాల్ కు 56 వేల, కమలాబాయికి 37 వేయిల రూపాయల ముఖ్య మంత్రి సహాయ నిది చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వారైనా జైపాల్, కమలాబాయి అనారోగ్యంతో ఆసుపత్రి పాలై లక్షల రూపాయలు వైద్యానికి ఖర్చు చేసుకున్నారని తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావ్ కు వివరించగా సీఎం సహాయ నిధి నుండి చెక్కులను మంజూరు చేయించాడని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మల్లప్ప పటేల్,సింగిల్ విండో వైస్ చైర్మన్ గంగాగౌడ్,చౌటకూరి శంకర్,రాంచందర్,హన్మాండ్లు, రవి ,పాండు నాయక్ ,బార్థ్యా నాయక్ , రసూల్ పటేల్, చాంద్ పాషా శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మారెడ్డి అటవీ ప్రాంతంలో ఎలుగుబంటి సంచారం

**ఎల్లారెడ్డి మే 4 (ప్రజాజ్యోతి)** మండలంలోని తిమ్మారెడ్డి గ్రామ అటవీ ప్రాంతంలో ఎలుగుబంటి సంచరించడం జరుగుతుందని ఆదివారం ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. కళ్యాణి గ్రామానికి చెందిన మియా జానీ ఆదివారం ఉదయం తునికాకు సేకరణ కోసం తిమ్మారెడ్డి గ్రామ రామలింగం బావి పరిసరాలలోని మిషన్ భగీరథ నీటి ట్యాంక్ సమీపంలో తునికాకు కోసం వెళ్లినట్లు తెలిపారు. తునికాకు కోస్తున్న సమయంలో ఎలుగుబంటి పుట్టను తవ్వుతున్న విషయాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఎలుగుబంటి కనిపించడంతో తునికాకు సేకరణ వదిలేసి గ్రామానికి చేరుకున్నట్లు తెలిపారు. గుట్టపై ఎలుగుబంటి కనిపించిన విషయాన్ని అటవీశాఖ అధికారులకు సమాచారం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు. తునికాకు సేకరణకు వెళ్లినవారు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.

# తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లు

మొదటి పేజీ తరువాయి...

అధికారికంగా దోపిడికి గురి చేస్తున్నారని,అదనంగా తరువు ఇవ్వకపోతే లారీలను ఖాళీ చేయడం లేదని రైతులు పేర్కొన్నారు. లారీ ఖాళీ కాకుండా ఉండడంతో లారీ యజమానులతో సమస్య వస్తుందని వచ్చిన కాడికి రైతును దోచుకుంటున్నారని సెంటర్ లో తరుగు ఇచ్చి, రైస్ మిల్లర్లకు ఔటన్ ఇవ్వడంతో క్వింటాలు అదనంగ 1.5 కిలోల వరకు తరుగు పోతుందని రైతులు తీవ్ర వ్యక్తం చేస్తున్నారు.రైతులు అధికారులకు ఎన్నిసార్ల విన్నవించిన పట్టించుకోవడం లేదని ప్రభుత్వ అధికారులు మాత్రం ఏమి పట్టనట్టు వ్యవహరిస్తూన్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.



# రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు... అన్నదాతలకు అవగాహనా సదస్సులు

**నాగిరెడ్డిపేట్,మే04(ప్రజాజ్యోతి):** సాగు అంశాలపై రైతులకు అవగాహన కల్పించడానికి వ్యవసాయ ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వానకాలంలో పంటల సాగుకు సమాయత్తం చేసేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని మే 5 నుంచి నిర్వహిస్తున్నట్లు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త అనిల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం మే 5 నుంచి జూన్ 13వరకు కొనసాగుతుందని,ఈ కార్యక్రమంలో భాగంగా ఏరువాక కేంద్రం మాల్తుమ్మెద శాస్త్రవేత్తల బృందం జిల్లాలో ఆరు రెవెన్యూ గ్రామాల్లో ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 12గంటల వరకు శాస్త్రవేత్తల బృందం రైతులతో సమావేశమవుతుందని చెప్పారు. యూరియా వాడకాన్ని తగ్గించడం,అవసరం మేరకే రసాయనాల వినియోగంపై




అవగాహన కల్పించనున్నట్టు ఆయన తెలిపారు. భూతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని,రైతులు విత్తనాలు కొన్నప్పుడు రసీదు తీసుకోని భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. ఈ నెల 8 వ తేదీన ఎర్రపహడ్,మోతే,లింగాపూర్,అడ్లూర్ యెల్లారెడ్డి,పోచారం,గోర్గల్ గ్రామాల్లో సాగు అంశాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తామని అయన తెలిపారు.



# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పోచమ్మ పండుగ

**నాగిరెడ్డిపేట్,మే04(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గోపాల్ పెట్, మెదక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పోచమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ ఆటోలను మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నుంచి నల్ల పోచమ్మ ఆలయం వరకు ర్యాలీగా తీసుకెళ్లి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.



# భగీరథ మహర్షి జయంతి వేడుకలు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 4.** బీసీ సంక్షేమ శాఖ అధ్వారంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా రెవెన్యూ కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ భగీరథ మహర్షి గొప్ప యోగి అని ప్రజల సంక్షేమం కోసం దివి నుండి గంగ ను భువి కి తీసుకురావడం జరిగిందని తెలియ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం అధికారికంగా నిర్వహించడం జరిగినది. గౌరవ అడిషనల్ కలెక్టరు మాట్లాడుతూ భగీరథ మహర్షి బహుజనుల కోసం యాగం చేసి ఎంతో కష్టపడి గంగను దివి నుండి భువి కి తీసుకు వచ్చి ప్రజల దాహార్తి తీర్చిన మహాముని అని పేర్కొన్నారు. మరియు వారు చూపిన బాటలో అందరూ నడవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టరు విక్టర్ మరియు బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య, అసిస్టెంట్ బిసి డెవలప్ ఆఫీసర్ చక్రధర్, సగర ఉప్పర సంఘం జిల్లా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి బంజేపల్లివార్ హన్మాండ్లు.. ఎస్ మధు, ఎస్ నరేష్, బీసీ నాయకుడు హన్మాండ్లు, వసతి గృహ సంక్షేమ అధికారులు నరేష్, పవన్, రాజేశ్వర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌కి 23.15 కోట్ల రూపాయలు మంజూరు

బ్రహ్మానందరెడ్డి మినుకురి
వైస్-చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి
వర్కింగ్ ప్రెసిడెంట్ మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ

**కామారెడ్డి ప్రతినిధి మార్చ్ 04 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు. కామారెడ్డి నియోజకవర్గ సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని గత ప్రభుత్వం తన పది సంవత్సరాల పాలనలో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా నిర్లక్ష్యం చేసి పనులను శాశ్వతంగా ఆపేసింది.కాగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ యొక్క ప్రాజెక్టుకి 23.15 కోట్ల రూపాయలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడం జరిగింది. ఇది నిజంగా కామారెడ్డి నియోజకవర్గ రైతుల సాగునీటి సమస్యను శాశ్వతంగా రూపుమాపి చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడే ఘట్టం.అపర భగీరథుడు మహమ్మద్ అలీ షబ్బీర్ నా జీవిత కాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల. నా చివరి శ్వాస వరకు దానికోసం పోరాడుతా. ప్రాజెక్టు పూర్తి చేసి కామారెడ్డి ప్రజల సాగునీటి సమస్యను శాశ్వతంగా రూపుమాపి రైతుల కళ్ళలో ఆనందం చూసినాకే నేను మరణిస్తా" అని చెప్పడం కామారెడ్డి నియోజకవర్గ రైతుల అభివృద్ధికి కంకణం కట్టుకున్న షబ్బీర్ అలీ ప్రజాసేవకు నిదర్శనం.ఈ యొక్క ప్రాజెక్టు కోసం 23.15 కోట్ల రూపాయలు మంజూరు చేయించడమే కాకుండా భూములు కోల్పోతున్న రైతులకి వెంటనే నష్టపరిహారం చెల్లించి ప్రాజెక్ట్ పనులను త్వరలోనే ప్రారంభిస్తారని తెలియజేయడం జరిగింది. భవిష్యత్తు తరాల బాగుకోసం ముందుచూపు అది సాధించడానికి ఒక సంపూర్ణ కార్యాచరణ మహమ్మద్ అలీ షబ్బీర్ కే సాధ్యం. ఇలాంటి ఒక మహోన్నత వ్యక్తిత్వం గల నాయకునితో పని చేయడం నాలాంటి కార్యకర్తల అదృష్టం.

.................................................................



**కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం తూకం వేసి లారీలను రైస్ మిల్లర్లకు పంపిస్తే రైస్ మిల్లర్లు కౌటన్ అనే పేరిట లారీల నుంచి ధాన్యాన్ని దింపకుండా తరుగు పేరిట ధాన్యాన్ని కోత విధించి రైతులకు తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని, ఈ కౌటన్ అనే పదం ఇప్పుడు వింటున్నామని గతంలో ఎప్పుడు ఈ సమస్య రాలేదని కౌటన్ వల్ల తరుగు అధికంగా పోతుందని ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకోని రైతుల ధాన్యాన్ని తరుగు పేరిట దోపిడీ చేయడం అరికట్టాలని కోరుతున్నామన్నారు.**

-కాంత్ రెడ్డి చీనూర్ గ్రామ రైతు

# మరో మన్నెం యోధుడు మర్రికామయ్య!

## మే 5: మర్రికామయ్య వర్ధంతి

గుమ్మడి లక్ష్మీ నారాయణ, ఆదివాసీ రచయితల వేదిక





**రామారెడ్డి మే 04 (ప్రజా జ్యోతి)** భారత స్వాతంత్ర్య సమయంలో నిప్పురవ్వలై ఎగిసిపడుతున్న సమరయోధులలో విస్మరించబడిన ఆదివాసీ వీరయోధులెందరో! స్వాతంత్ర్యానంతరం కూడా పోరాటాలు కొనసాగించిన ఘనచరిత్ర నుంచి మినహాయించబడ్డ ఆదివాసీ పోరుబిడ్డలలో మర్రికామయ్య ఒకరు. విశాఖ మన్యంలో కొనసాగిన తెల్లదొరల దాడిలో అమరుడైన అల్లూరి సీతారామరాజు (1924) తర్వాత రెండో మన్నెం వీరునిగా ప్రసిద్ధికెక్కింది మర్రికామయ్యే అనడం సముచితం. 1600 సంవత్సరంలో ఈస్టిండియా కంపెనీవారు భారతదేశంలో అడుగిడిన నుండి అనేక తిరుగుబాట్లు జరిగాయి. 1772 జగల్పూర్ లో తిలకా మంజీ నాయకత్వంలో 'వహారియా' తిరుగుబాటు, 1835లో ఒరిస్సాలోని ఫుల్ బనీ ప్రాంతాల్లో చక్రబిసోయిల పోరాటం, గౌరబిసోయిల పోరాటం, 1855లో బెంగాల్, బీహార్ ప్రాంతాల్లో ఈస్టిండియా కంపెనీ పాలనలోని జమీందారీ విధానం, శిస్తు వసూళ్లను వ్యతిరేకిస్తూ వచ్చింది. కాన్హోల తిరుగుబాటు, అదే ఏడాది జరిగిన సంతాల్ ల తిరుగుబాట్లు మచ్చుకు కొన్ని. 1922–24 వరకు విశాఖ మన్యం తూర్పు ప్రాంతాల్లో 'రంప పితూరీ' గా పేరుగాంచిన అల్లూరి మన్యం పోరాటం తర్వాత అంటే 1936 నుండి కొనసాగింపుగా స్వాతంత్ర్యం సిద్ధించిన కొన్నేళ్ల పాటు ఆంగ్లేయులకు, పెత్తందారులకు వ్యతిరేకంగా మర్రికామయ్య ఆధ్వర్యంలో సాగిన సమరం కూడా గొప్ప స్వాతంత్ర్య, స్వయంపాలన పోరాటమే అయినప్పటికీ... అది చరిత్రలో ఎక్కడా కానరాలేదు!

### ఊరు కామయ్యపేటగా మారి :

ఆదివాసీ పోరాట వీరులైన గాం గంటందొర, గాం మల్లుదొర, పడాలు, సింగన్న, గోకేరు ఎర్రేసు వారి అనుచరగణం స్ఫూర్తితోనే సాగిన మర్రికామయ్య పోరాటం కూడా చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. కొండదొర తెగకు చెందిన కామయ్య విశాఖపట్నం జిల్లా పాడేరు రెవెన్యూ డివిజన్ లోని హకుంపేట మండలం గరుడాపల్లిలో జన్మించాడు. తీగలవలస పంచాయితీలోని గరుడాపల్లి పరిసర గ్రామాల్లో భగత, కొండదొర, వాల్మీకి, మూకదొర, కొండకమ్మర వాసులు నివసిస్తున్నారు. కామయ్య మోతుబరి రైతు, స్వాతంత్రోద్యమ కాలంలో ఏజెన్సీ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉద్యమాలే కామయ్యను చిరకాల ఉద్యమకారుడిగా మార్చాయి.

ఆదివాసీల్లో అజ్ఞానం, దారిద్ర్యాన్ని తొలగించుటకు గాను మాడుగుల, అనంతగిరి గ్రామాల్లో కొండజాతి శిశు సంఘాలు ఏర్పాటు చేసి బడులు నిర్వహించడం, జీవనోపాధి పనులు కల్పించడం వంటి సంక్షేమ కార్యక్రమాలు కామయ్య నిర్వహించాడు. ప్రజలు వ్యసనాలకు దూరంగా ఉండి సామాజిక అణచివేతల నుండి విముక్తి చెందాలని కామయ్య 'ఒలేక్' (బుద్ధిజం) మతాన్ని అనుసరించాడు. అది సహించలేని ప్రభుత్వం, ముఠాదార్లు ఏకమై గరుడాపల్లి గ్రామాన్ని తగులబెట్టారు. కామయ్య భూములు, పశువులు, ఆస్తులను స్వాధీనం చేసుకుని వేలం వేశారు. నానా ఇబ్బందులకు గురిచేశారు. అప్పటి నుండి అజ్ఞాతంలోకి వెళ్లిన కామయ్య కొండకోనల్లో తలదాచుకుంటూ ఉద్యమాన్ని కొనసాగించాడు. తనను నమ్ముకున్న 360 కుటుంబాలను చేరదీసి గరుడాపల్లి పరిసరాల్లోని 'బీటుగరువు వద్ద వీరికి నివాసాలు ఏర్పాటు చేశాడు. ఆ ఊరు కామయ్య పేటగా మారింది.

### అరెస్టయ్యి విడుదలైనా :

బ్రిటీష్ పోలీసులు వీరిని ఎలాగైనా అణచివేయాలనే కుట్రపన్ని, ముఠాదారులతో కలిసి కామయ్య కుటుంబ సభ్యులను, అతని అనుచరులపై దాడులు చేసేవారు. చివరికి వారి గుడిసెలను తగులబెట్టారు. రామయ్య కుటుంబంతో పాటు ప్రజలంతా చెల్లాచెదురయ్యారు. ప్రభుత్వం ముసుగులో ముఠాదార్లు చేస్తున్న పాశవిక చర్యలను సహించలేని ప్రజలు కామయ్య నాయకత్వంలో మద్దతుదారులుగా చేరడంతో 50 దళాలుగా ఏర్పాడ్డాయి. ఉబ్బేటి రంగయ్య, డుంబేరి వీరన్న, జర్సింగి మంగన్న, కులరి మొదునో, బొడ్డ కొండలరావు, కంబిడి బాలన్న, గుల్లేటి పెద్దబ్బాయిలు 11 రోజులు జైలు జీవితం గడిపారు. మర్రిదన్ను (కుమారుడు), రేగం భీంరావు, కొర్రచాలన్న, కంఠమచ్చెలు మొదలైనవారు కామయ్య ప్రధాన అనుచరులు. ఎన్ని కుయుక్తులు పన్నినా రామయ్య అరెస్టు కాకపోవడం జీర్ణించు కోలేకపోయింది ప్రభుత్వం. ఓసారి కాంగ్రెస్ సమావేశానికి హాజరయ్యే ఉద్యమకారులకు కుటీరం నిర్మించాడనే అదనుతో అటవీ అధికారులు, పోలీసులు, ముఠాదార్లు కలిసి 1940లో కామయ్యను అరెస్టు చేశారు. విడుదలయ్యాక గ్రామాల్లోని ఆదివాసీలో ఆశించిన మార్పు రాలేదు. ప్రజలు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక. షాపుకారుల వద్ద మోసపోవడం. వారి సామాజిక వెనుకబాటును చూసి మళ్లీ ఉద్యమించక తప్పని పరిస్థితి. ఇలాంటి వ్యతిరేక విధానాన్ని బట్టి ప్రభుత్వ నిర్బంధం పెరగడంతో కామయ్య మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లాడు. నాటి తెల్లదొరల నుండి పెత్తందార్ల వరకు అటవీ సంపదను కొల్లగొట్టడాన్ని, జమీందారీ వ్యవస్థను వ్యతిరేకిస్తూ, అడవిపై అధికారం ఆదివాసీలకే చెందాలని ఉద్యమించిన ఆదివాసీ మన్నెం యోధుడు మర్రికామయ్య 1959, మే 5న అమరుడయ్యాడు. ఆదివాసీల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను గుర్తు చేసేలా కామయ్యపేట గ్రామం మధ్యలో 1950లోని శిల (రాయి)ని ఏర్పాటు చేశారు. గ్రామపరిసరాల్లో మర్రికామయ్య జ్ఞాపకార్థం ఒక గుడి నిర్మించారు.

# జిపిలో మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి

## సిఐటియు డిమాండ్

**ప్రజాజ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 04** గ్రామపంచాయతీలో కార్మికులకు మల్టీపర్పస్ పని విధానం రద్దుచేసి పెండింగ్ వేతనాల నిధులు తక్షణమే విడుదల చేయాలని. సిఐటియు. జిల్లా కమిటీ సభ్యులు. సురేష్ గొండ అన్నారు .బిచ్కుంద మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో జరిగిన జిపి కార్మికుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం నిర్ణయించి,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని కోరారు. బకాయిలు చెల్లింపులకు వివిధ పంచాయతీల నిధుల నుంచి కార్యదర్శులు చెక్కులు అందించారని కానీ ఎస్ టి ఓ లో చెక్కులు జామ చేయగా మూడు నెలలు గడుస్తున్న నిధులకు మోక్షం కలగడం లేదని సురేష్ గొండ అన్నారు.వివిధ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని,ప్రతి కార్మికుడికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికునికి రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలి అన్నారు.ప్రతి కార్మికునికి పర్మినెంట్ చేయాలని అన్నారు. జీవో. 51 నీ సవరించి మల్టీపర్పస్ వర్కర్స్



విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు బిచ్కుంద నూతనంగా మున్సిపాలిటీగా ప్రకటించిన ప్రభుత్వానికి సిఐటియు యూనియన్, కార్మికులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బిచ్కుంద మున్సిపాలిటీ కార్మికుల నూతన కమిటీ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ అధ్వర్యంలో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా. గోనె. భూమయ్య, ఉపాధ్యక్షులుగా. సి. రామ్ గొండ, ప్రధాన కార్యదర్శిగా. ముల్లింటి రాజు,సహాయ కార్యదర్శిగాలాల్ సారీ,సుశీల భాయ్, కోశాధికారిగా మక్కాయ్ ,శకుంతల, కమిటీ సభ్యులుగా యు. గంగా బోయ్, నాయిని,బాజీరామ్ ,సాదు,మాణిక్ ,కమిటీ గౌరవ అధ్యక్షులుగా. సురేష్ గొండ కార్మికులందరూ కలిసి ఎన్నుకోవడం జరిగింది.